## అఫ్ఘానిస్తాన్ రాష్ట్రపతి భారత్ పర్యటన (డిసెంబర్ 12-15, 2013)

డిసెంబర్ 14, 2013

భారత్ ప్రభుత్వపు ఆహ్వానము పై ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ అఫ్ఘానిస్తాన్ రాష్ట్రపతి, హిస్ ఎక్సెలెంసి హమీద్ కర్జయి 12-15 డిసెంబర్ 2013 లలో భారత్ లో వర్కింగ్ విసిట్ చేయనున్నారు. ఆయన ఢిల్లీ పర్యటనలో, భారత రాష్ట్రపతి, హిస్ ఎక్సెలెంసి ప్రణబ్ ముఖర్జి ని మరియు ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ను కలిశారు కాగా విదేశీ మంత్రి, శ్రీ సల్మాన్ ఖుర్షీద్ మరియు జాతీయ భద్రత సలహాదారు శ్రీ శివ్ శంకర్ మీనన్ వెళ్ళి రాష్ట్రపతి హమీద్ కర్జయి ను కలిశారు.

ద్వైపాక్షిక చర్చల్లో, ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ భారత్ మరియు అఫ్ఘానిస్తాన్ ల గట్టి మరియు విశాల వ్యూహాత్మక భాగస్వామ్యము పట్ల తన ఆనందమును వ్యక్తపరిచారు మరియు వారు ఇరువురు ప్రాంతీయ మరియు ప్రపంచ విషయాల పై అభిప్రాయాలు వెల్లడించుకొన్నారు.
ఇద్దరు నేతలు కూడా ద్వైపాక్షిక సంబంధాల యొక్క తీరు పై, ముఖ్యంగా వ్యూహాత్మక భాగస్వామ్యాపు అంగీకారము అమలు లో పురోగతి పై, సంతృప్తికరముగా మాట్లాడారు.

రాష్ట్రపతి కర్జయి అఫ్ఘానిస్తాన్ లోని రాజకీయ, భద్రత మరియు ఆర్థిక పరిస్తితులు, ఇంకా ప్రస్తుతము దేశములో జరుగుతున్న భద్రత మార్పిడి మరియు ఇతర దేశములతో అఫ్ఘానిస్తాన్ సంబంధాల గురించి ప్రధాన మంత్రికి వివరించారు. అఫ్ఘానిస్తాన్ ను ఒక గట్టి, ఐక్య, స్థిరమైన, శాంతియుతమైన మరియు సంపన్న దేశముగా మార్చి ప్రాంతీయ శాంతికి సంపన్నత కు తోడ్పడేలా చేయటములో అఫ్ఘానిస్తాన్ ప్రజల మరియు ప్రభుత్వము ల శక్తి సామర్థ్యల పై భారత్ కు పూర్తి నమ్మకముందని ప్రధాన మంత్రి చెప్పారు. ప్రస్తుత పరిస్తితుల లో మరియు ఆ పై కూడా భారత్ యొక్క మద్దతు అఫ్ఘానిస్తాన్ కు వుంటుందన్న తమ హామీని ఆయన

పునరుద్ఘాటించారు.  ఇద్దరు నేతలు హార్ట్ ఆఫ్ ఆసియా ప్రక్రియ తో కూడిన ప్రాంతీయ అనుసంధానము మరియు అభివృద్ధి లక్ష్యముగా ప్రాంతీయ సహకారాన్ని మరింత గట్టి పరచటానికి పని చేయాలని అంగీకరించారు.  హార్ట్ ఆఫ్ ఆసియా సీనియర్ అధికారుల తదుపరి సమావేశమును 17 జనవరి 2014 న భారత్ నిర్వహించనుంది.

అఫ్ఘానిస్తాన్ పై మరియు ప్రాంతీయ శాంతి మరియు భద్రత పై పరస్పరము పంచుకున్న దృష్టి దిశగా, ప్రధాన మంత్రి మరియు రాష్ట్రపతి కర్జయి వ్యూహాత్మక భాగస్వామ్యపు అంగీకారముకు అనుగుణముగా, అన్ని రంగములలో తమ భాగస్వామ్యమును మరింత తీవ్రతరం చేయాలన్న నిభద్ధతను వ్యక్తం చేశారు.  అఫ్ఘానిస్తాన్ యొక్క సర్వతోముఖ సామాజిక ఆర్ధిక అభివృద్ధికి వ్యాపార సంబంధాల, విద్యా స్కాలర్ షిప్పుల మరియు భారత్ ద్వారా సహాయమందుతున్న అభివృద్ధి మరియు పునర్నిర్మాణ కార్య క్రమాల పెంపు ద్వారా భారత్ చేస్తున్న మద్దతు కొనసాగుతుందని ఆయన చెప్పారు.  ఇద్దరు నేతలు అఫ్ఘానిస్తాన్ లో మరియు ఆ పైన వ్యాపార సౌలభ్యము కై నూతన వ్యాపార రూట్ల అభివృద్ధి కొరకు ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ తో పని చేయాలని అంగీకరించారు.

అఫ్ఘానిస్తాన్ జాతీయ భద్రత మరియు రక్షణ సిబ్బంది కు వారు శక్తి సామర్ధ్యాలు మరియు కదలిక పెంచేందుకు వారికి శిక్షణ పెంపుదల మరియు వారి పరికరాలు మరియు మౌలిక సదుపాయాల అందింపు లను కలుపుకుసే విధముగా రక్షణ మరియు భద్రత సహకారాన్ని పెంచాలని కూడా ఇద్దరు నేతలు అంగీకరించారు.  ఆఫ్ఘన్ అధికారులకు భారత్ లో ఉన్నత స్థాయి మిలిటరీ విద్యా కై అవకాశాలు పెంచాలని కూడా ఇద్దరు నేతలు అంగీకరించారు.

అఫ్ఘానిస్తాన్ లోని భారత్ రాయబార కార్యాలయాలను మరియు సిబ్బందికు అఫ్ఘానిస్తాన్ ప్రభుత్వము భద్రత అందిస్తున్నందుకు రాష్ట్రపతి కర్జయి కు ప్రధాన మంత్రి ధన్యవాదములు అందించారు.  ఆగష్టు 2013 లో జలాలాబాద్ లోని ఇండియన్ కాన్సులేట్ పై ఆత్మాహుతి దాడి ని భగ్నం చేసినందుకు ఆఫ్ఘన్ భద్రత దళాలకు ఆయన తన కృతజ్ఞతలను వెల్లడించారు. రెండు దేశాలను ప్రభావితము చేస్తున్న మరియు ఈ మొత్తం ప్రాంతాన్ని బెదిరిస్తున్న తీవ్రవాద

మరియు విపరీత వాద శక్తులను ఎదుర్కోవటానికి పరస్పరము మరియు అంతర్జాతీయ కమ్యూనిటీ తో కలిసి పనిచేయాలన్న తమ నిర్ణయాన్ని ఇద్దరు నేతలు తిరిగి పునరుద్ఘాటించారు.

రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జి రాష్ట్రపతి కర్జయి కొరకు ఏర్పాటు చేసిన ఏకాంత విందులో ఇద్దరు నేతలు పరస్పర ఆసక్తి కలిగిన ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాల పై చర్చించారు. జరంజ్-డెలారమ్ హైవే ప్రారంభించటానికి అఫ్ఘానిస్తాన్ లో పర్యటించిన విషయాన్ని రాష్ట్రపతి ముఖర్జి ఇష్టముగా గుర్తు చేసుకున్నారు. రాష్ట్రపతి కర్జయి అఫ్ఘానిస్తాన్ సందర్శించ వలసిందిగా రాష్ట్రపతి ముఖర్జీ ను ఆహ్వానించారు.

రాష్ట్రపతి కర్జయి తో పాటు ఆక్టింగ్ విదేశీ మంత్రి జరర్ అహ్మెద్ ఒశ్మని, జాతీయ భద్రత సలహాదారు, డా. రంగిన్ దద్ఫర్ స్పంట, ఆక్టింగ్ వ్యాపార & పరిశ్రమల మంత్రి శాకర్ కర్గర్ మరియు ఉన్నతాధికారుల డెలిగేషన్ వచ్చింది.

,